విశాలాంధ్ర
శ్రీకాకుళం
మంగళవారం 28, జనవరి, 2025

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం: ఆర్డీఓ వెంకటేష్

విశాలాంధ్ర - పలాస: ప్రతి ఒక్కరూ ఉదయం లేచిన వెంటనే సూర్య నమస్కారాలు, యోగా చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని పలాస ఆర్డీఓ జివెంకటేష్ అన్నారు. సోమవారం రామక్రిష్ణాపురం సత్యసేవా సేవా సమితి విద్యావిహార్ పాఠశాల ప్రాంగణంలో, పలాస జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో వాకర్స్ క్లబ్ సభ్యులు, క్రీడాకారులు, విద్యార్థులతో కలిసి సూర్య నమస్కారాలు, యోగాసనాలు వేశారు. సూర్య నమస్కారాలు యోగా వంటి కార్యక్రమాలు చేపట్టి వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఈ సందర్భంగా ఆర్డీవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ టి.కళ్యాణ చక్రవర్తి, ఎంపీడీఓ వసంతరావు, సత్యసాయి సేవా సమితి విద్యావిహార్ డైరెక్టర్ మల్లా రామేశ్వరం క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య నమస్కారాలతో రథసప్తమి వేడుకలకు శ్రీకారం

- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం: అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి రథసప్తమి వేడుకలను మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించి ఆ వైభవాన్ని నలు దిశల చాటి చెబుదామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. అరసవల్లి ఆలయంలో సూర్య నమస్కారాలను స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, జిల్లా అధికారులు, ఆర్ట్ ఆఫ్ లివింగ్, యోగా శిక్షకులతో కలిసి సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తొలిసారి రాష్ట్ర పండగగా గుర్తింపు తెచ్చుకున్న రథసప్తమి వేడుకలను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. అందులో భాగంగానే 'కర్టెన్ రైజర్'గా ఈ సూర్య నమస్కారాలు నిర్వహించామన్నారు. మరలా ఫిబ్రవరి 2వ తేదీన సూర్య నమస్కారాలతో మూడు రోజుల వేడుకలు ప్రారంభమవుతాయని చెప్పారు. సుమారు ఐదువేల మందితో 80 అడుగుల రోడ్డులో రికార్డు స్థాయిలో సూర్య నమస్కార కార్యక్రమం ఉంటుందని అన్నారు. వేడుకలు ప్రారంభం రోజు రాష్ట్ర స్థాయి వాలీ బాల్ పోటీలు నిర్వహిస్తామని, అలాగే గ్రామీణ క్రీడలైన (జిల్లా స్థాయి) కర్రసాము, సంగీడీలు, ధాన్యం గోనెలు ఎత్తడం, వెయిట్ లిఫ్టింగ్ తదితర క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే కోలాటం, తప్పెగుళ్ల చెంచు బాగోతం, చెక్కభజన, తుర్పు భాగవతం, తాలీ ఖానా, నాద స్వరం, పెద్దపాడు డప్పు వాయిద్యం, గిరిజనుల ధిమ్సా నృత్యం, నేలవేషాలు లాంటి కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రముఖ గాయకురాలు మంగ్లీతో ఆర్కెస్ట్రా వంటివి నిర్వహిస్తామన్నారు. జిల్లాలో తొలిసారి హెలికాప్టర్ ద్వారా టూరిజం సర్క్యూట్ ను చూసే అవకాశం కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, శ్రీకాకుళం ఆర్డీవో సాయి ప్రత్యూష, జిల్లా పంచాయతీ అధికారి భారతీ సౌజన్య, డా.జగదీష్ ఆయుష్ విభాగం, ముఖ్య ప్రణాళికా అధికారి లక్ష్మి ప్రసన్న ,జిల్లా ఉపాధి అధికారి సుధ, వికలాంగుల శాఖ ఏడి కవిత, తదితరులు పాల్గొన్నారు.

జీవో 117లో లోపాలను సవరించాలి

- సవరణ జరిగే వరకు విద్యార్థుల మ్యాపింగ్ ఆపాలి
- డీఈఓకు ఎస్టీయూ వినతి

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్: జీవో 117 సవరణలలో లోపాలను సవరించాలని, అంతవరకూ విద్యార్థుల మ్యాపింగ్ ఆపాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఎస్వీ రమణ మూర్తి, జి.రమణలు కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్యకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో 1వ తరగ తిలోనూ, రెండో తరగతిలో గాని ఒకటి రెండు తరగతులు కలిపి గాని అసలు పిల్లలే పూర్తిగా లేని పాఠశాలలు కూడా ఉన్నాయని వాటి నుండి 3,4,5 తరగతుల పిల్లలను సమీప పాఠశాలలో మ్యాపింగ్ చేయడం వల్ల అవి జూన్ నాటికే పూర్తిగా మూసి వేయవలసి వస్తుందన్నారు. 45 రోల్ దాటిన ప్రతి ప్రాథమిక పాఠశా లలను మోడల్ ప్రైమరీ పాఠశాలగా మార్చాలని, మోడల్ ప్రైమరీని యధావిధిగా కొనసాగిం చాలని కోరారు. 10 మంది విద్యార్థులు పైబడిన ఏకోపాధ్యాయ పాఠశాలలో విద్యా వాలంటీర్లను నియమించాలని, ఆరు, ఏడు, ఎనిమిది తరగతులలో 50 మంది పైబడి రోల్ ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా ఉన్నతీకరించాలని కోరారు. ఉన్నత పాఠశాలల్లో జీవో 53 ప్రకారం రోల్ ప్రాతి పదికన పోస్టులు ఉండాలని, రెండు మీడియంలు ఉండాలని, హైస్కూల్ ప్లస్‌లను కొనసాగించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి విన్నవించారు. అనంతరం ఎస్టీయు రూపొం దించిన పదో తరగతి స్టడీ మెటీరియల్ డీఈఓ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎమ్.సన్యాసిరావు, జి.శ్రీనివాసరావు, బి.శ్రీధర్, ఎం. తేజేశ్వరరావు, ఎన్.లక్ష్మణరావు డివిఎన్ పట్నాయక్, కె.తేశ్వరరావు, సిహెచ్ జగన్ తదితరలు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు ఉత్తమ ఉద్యోగి పురస్కారం

విశాలాంధ్ర - కొత్తూరు: విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను ఎంపీడీఓ నీరజకు ఉత్తమ ఉద్యోగి పురస్కారం లభించింది. రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ అవార్డు, ప్రశంసా పత్రం అందజేశారు. ఎంపీడీఓగా ఆమె 4 నెలలు క్రితమే ఇక్కడకు బదిలీపై వచ్చారు.

విజయవంతంగా ముగిసిన దావోస్ పర్యటన: మామిడి

విశాలాంధ్ర - హిరమండలం/పాతపట్నం: ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడం, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడం కోసం నెట్వర్క్‌ను ఏర్పాటు చేసుకోవడం లక్ష్యంగా సాగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగు రోజుల దావోస్ పర్యటన విజయవంతంగా ముగిసిందని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. సోమవారం పాతపట్నం క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ అత్యున్నత వాణిజ్య సంస్థల అధిపతులతో ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచటంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని వనరులతో పాటు నైపుణ్యం కలిగిన మానవవనరులు, పౌరసేవల్లో టెక్నాలజీ వినియోగం, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తదితర అంశాలను సీఎం బృందం కార్పొరేట్ దిగ్గజాలముందుంచిందని తెలియజేశారు.

యువగళం పాదయాత్రకు రెండేళ్లు పూర్తి

విశాలాంధ్ర - రణస్థలం: యువగళం పాదయాత్ర ప్రారంభమై రెండేళ్లు పూర్తయిన సందర్భంగా విజయనగరం ఎంపీ పార్టీ కార్యాలయంలో సోమవారం ఎచ్చెర్ల నియోజకవర్గం టీడీపీ పార్టీ శ్రేణులతో కలిసి విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల నియోజకవర్గంలో గల మండల పార్టీల అధ్యక్షులు లంక శ్యామ్, కుమరాపు రవి, బెందు మల్లేష్ పాల్గొన్నారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ 2023 జనవరి 27న ప్రారంభమైన నారా లోకేష్ చారిత్రాత్మక యువ గళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో విప్లవాత్మక మార్పునకు నాంది పలికిందన్నారు. 226 రోజుల్లో 3132 కిలోమీటర్ల మేర సాగిన ఈ యాత్ర 2097 గ్రామాల్లో ప్రజలను నేరుగా కలిసే అవకాశం కుదిరిందని, యాత్రలో భాగంగా 70 బహిరంగ సభలు, 155 ముఖాముఖి సమావేశాలు నిర్వహించారన్నారు.

రాజపురంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - మెలియాపుట్టి: మండలం రాజపురం గ్రామంలో చాపర పీహెచ్సీ వైద్యాధికారిణి పావని ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరంలో రాజపురంతోపాటు పరిసర ప్రాంత గ్రామాలలో ప్రజలకు సైతం ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, మాజీ సర్పంచ్ అజయ్ కుమార్ నాయకో, గ్రామస్తులు తదితరులున్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం

విశాలాంధ్ర - పోలాకి: మండలంలో పోలాకి రైతులంతా ప్రకృతి వంటలు పండిస్తే అందరికీ ఆరోగ్యమని తహశీల్దార్ సురేష్ కుమార్ అన్నారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం ముందు ఐసీ ఆఫీసులో పనిచేస్తున్న గొల్లలవలస గ్రామానికి చెందిన వండాన రమణమూర్తి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరోగ్యంపై శ్రద్ధ చూపి సంపూర్ణ ఆరోగ్యానికి ప్రకృతి వ్యవసాయం అవసరమన్నారు. పోలాకి ఎంపీడీవో రవికుమార్ బ్లాక్ రైస్ ప్యాకెట్‌ను కొనుగోలు చేశారు.

పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - ఎచ్చెర్ల: గ్రామాల్లో పశువులు, గొర్రెల సంరక్షణ కోసం నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ అదనపు సంచాలకులు డాక్టర్ ఎండ సింహాచలం అన్నారు. మండలం తోటపాలెం, బొంతలకోడూరు గ్రామాల్లో సోమవారం నిర్వహించిన పశు వైద్య శిబిరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తం గా ఈ నెల 20 నుచి 31వ తేదీ వరకు ఈ శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.ఆనందరావు, ఎస్ఎంపురం పశు వైద్యాధికారి డాక్టర్ జి.సరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా సూర్యనమస్కారాలు



విశాలాంధ్ర - కవిటి: కవిటి మండలంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాల, ప్రైవేటు జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ప్రభుత్వ ఆదేశాలు మేరకు సోమవారం సూర్యనమస్కారాలు నిర్వహించారు. ఆరోగ్య ప్రదాత ఆధిత్యుని వల్ల సూర్య నమస్కారాలతో ఆరోగ్యం సిద్ధిస్తుందని, దీర్ఘకాల వ్యాధులు కూడా నయమవుతాయని వక్తలు అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శిక్షకుడు కొండా ఆనంద్ ఆధ్వర్యంలో సూర్యనమస్కారాలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పివో జె.పాపారావు, అధ్యాపకులు జి.విష్ణుమూర్తి, పి.హరి, కె.ఉగాది నాయుడు, డి.అనసూయ, బి.శ్రీనుబాబు, కె. కరుణశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం

- ప్రభుత్వ విప్ డాక్టర్ బెండాళం

విశాలాంధ్ర - కవిటి: 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం తీసుకురావడానికి దావోస్ నడి వీధుల్లో సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ పడిన శ్రమ సత్ఫలితాలనిస్తున్నాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ బెండాళం అశోక్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే అశోక్ క్యాంప్ కార్యాలయం రామయ్యపుట్టుగలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ రెడ్డి నిర్వాకానికి అంధకారంలోకి వెళ్ళిన పారి శ్రామిక రంగానికి నూతన వెలుగులు తీసుకు రావడం కోసం తండ్రికొడుకులు రేయింబవళ్ళు కష్టపడుతున్నారని అన్నారు. అన్ని రాష్ట్రాల ప్రతినిధులు తమ రాష్ట్ర శ్రేయస్సుకై పోటీ పడ్డారు కానీ చంద్రబాబు మాత్రం రాష్ట్రం కోసమే కాకుండా యావత్ దేశం తరపునే దావోస్‌లో నాయకత్వం వహించారని అన్నారు. మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్, టాటా చైర్మన్ చంద్రశేఖరన్ వంటి ప్రపంచ దిగ్గజాలు సీఎం చంద్రబాబు విజన్‌ను మెచ్చు కోవడం, రాష్ట్రంలో పెట్టుబడి పెడతానని హామీ ఇవ్వడం చంద్రబాబు విజన్ 2047 విజయాన్ని సూచిస్తోందని అన్నారు.

పశు వైద్య సేవతోనే రైతు ప్రగతికి సోపానం

విశాలాంధ్ర - పొందూరు: సర్కారు అందించే పశు వైద్య సేవతోనే రైతన్నల ప్రగతికి సోపానాల వుతాయని పొందూరు మండల టీడీపీ అధ్యక్షులు చిగిలిపల్లి రామ్మోహనరావు అన్నారు. మండలం రాపాక గ్రామంలో నిర్వహించిన పశు వైద్య శిబిరంలో పాల్గొని మాట్లాడారు. మూగ జీవుల సేవలు దైవ సేవలతో సమానమని ఆయన అన్నారు. పశు వైద్యానికి మరింత మెరుగైన సేవలు అందించాలని ఆయన కోరారు. అనంతరం లోలుగు పశువైద్యాధికారిణి డాక్టర్ దివ్య ఎదకురాని పశువులకు మందులు అందించారు. చూడి పశు వులకు తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత సంయుక్త కార్యదర్శి బలగ శంకర భాస్కరరావు, ఖండాపు శ్రీనివాసరావు, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి చిన్ననాయుడు, జామాన అప్పలనాయుడు, పశు వైద్య జెవిఓ పి.బంగారు తల్లి, బిహెచ్‌వివోలు బెవర స్వాతి, గంటా రాజా, వి.అప్పలనాయుడు, జె.శివ దినేష్, పి.శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

లోకేష్ 'యువగళం' పాదయాత్రకు రెండేళ్ళు: ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర - నరసన్నపేట: యువగళం పాదయాత్రకు రెండేళ్ళు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ఐ.టి మానవ వనరుల శాఖ మంత్రి, టిడిపి జాతీయ కార్యదర్శి, నారా లోకేష్‌కు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి శు భాకాంక్షలు తెలియచేశారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు యువ గళం పాదయాత్ర ప్రారంభించి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికా రంలోకి రావటానికి యువ నాయకులు. నారా లోకేష్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. గత ఐదేళ్ళలో నియంతృత్వ పాలనపై సమర శంఖం పూరించి, రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పిన యువ గళం పాదయాత్ర నేటితో రెండేళ్ళు పూర్తి చేసుకోవటం సంతోషకరమన్నారు.

రాష్ట్రంలో 5కోట్ల మంది ప్రజల ఆశలు, ఆశయాలను ప్రతిబిం బిస్తూ కుప్పంలోని శ్రీ వరదరాజస్వామి పాదల చెంత నుండి 2023వ సంవత్సరం జనవరి, 27వ తేదీన పాదయాత్ర పేరుతో ప్రజల్లోకి వెళ్ళిన యువనేత నారా లోకేష్ యువగళంతో రాష్ట్ర రాజ కీయ చిత్రపటాన్నే మార్చేశారన్నారు. 226రోజుల పాటు 3,123కిలో మీటర్ల మేర ప్రజల కష్టాలు వింటూ ప్రజా చైతన్యంలో అరాచక వైసిపి ప్రభు త్వాన్ని కూకటి వేళ్ళతో పెకిలించి, ప్రజా ప్రభుత్వం స్థాపించటంలో కీలకపాత్ర పోషించారన్నారు. యువగళం సాగిన 97అసెంబ్లీ నియోజకవర్గాల్లో 90చోట్ల కూటమి అభ్యర్థులు విజయం సాధిం చారంటే పాదయాత్ర ఎంతటి ప్రభావాన్ని చూపిందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట, పోలాకి మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గీత కులాలకు 16 మద్యం దుకాణాలు కేటాయింపు

విశాలాంధ్ర - సోంపేట: శ్రీకాకుళం జిల్లాలో గీత కులాల వారికి 16 మద్యం షాపులను కేటాయించినట్లు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం మున్సిపాలిటీలో సెగిడి కులస్తులకు ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలో శ్రీశయన, బూర్జ, సరుబుజ్జిలి మండలాల్లో శ్రీశయనలు, నరసన్నపేట నియోజకవర్గం పోలాకి మండలం శ్రీశయనలకు, పాతపట్నం నియోజకవర్గం కొత్తూరులో సెగిడి, హిరమండలంలో వేప, పాతపట్నం శ్రీశయన, నందిగాంలో శ్రీశయన, టెక్కలిలో సెగిడి, వజ్రపుకొత్తూరులో శ్రీశయన, కంచిలిలో సెగిడి, మందసలో శ్రీశయన, ఇచ్ఛాపురంలో శ్రీశయన, ఇచ్ఛాపురం రూరల్‌లో గౌడ, కవిటిలో శ్రీశయనలకు ఒక్కొక్క దుకాణం చొప్పున మొత్తం 16 మద్యం దుకాణాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 7న శ్రీకాకుళంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో లాటరీ పద్ధతిలో షాపులు కేటాయించనున్నట్లు తెలిపారు. దరఖాస్తులు ఫిబ్రవరి 5 సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లోను, ఆఫ్ లైన్‌లోను స్వీకరించనున్నట్లు తెలిపారు.

శిధిలావస్థలో అటవీ శాఖ కార్యాలయం

విశాలాంధ్ర - జలుమూరు: మండల కేంద్రం సారవకోటలో కొన్ని సంవత్సరాల క్రితం అటవీ శాఖ కార్యాలయాన్ని, సిబ్బంది వసతిగృహాలను ఏర్పాటు చేశారు. సారవకోట, హిరమండలం, పాతపట్నం అటవీ ప్రాంతాల్లో పరిరక్షించేందుకు ఈ కార్యాలయం నుండి అధికారులు ఆ ప్రాంతాలను పర్యవేక్షిస్తుండే వారు. అటవీ సంపద తరలిపోకుండా కాపాడేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్యాలయాలు శిథిలం కావడంతో ఇక్కడ పనిచేసే సిబ్బంది ఎక్కడ ఉంటున్నారు ఏం చేస్తున్నారో ఎవరికీ తెలియని పరిస్థితి. అడవులు అంతరించిపోకుండా ముఖ్య కార్యాలయాన్ని ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించారు. ప్రస్తుతం ఈ కార్యాలయంలో కొన్ని గదులకు తాళాలు వేయగా కొన్ని గదులను 108 సిబ్బంది తాత్కాలికంగా వాడుతున్నారు.

పాఠశాలను విలీనం చేయొద్దు

విశాలాంధ్ర - కంచిలి: మండలం భోగబెని పంచాయితీ బోనమాలిలో గల ఎంపిపి ప్రభుత్వ పాఠశాలలో గల 3, 4, 5వ తరగతులను దగ్గరలో గల జెన్నాగాయ్‌లో ఎంపియుపి పాఠశాలలో విలీనం చేయడాన్ని విరమించు కోవాలని సర్పంచ్ గణప సింహాచలంతో పాటుగా గ్రామస్తులు కంచిలి ఎంఈఓ శివరాం ప్రసాద్‌కి వినతిపత్రం అందజేశారు. పాఠశాలను తరలించడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడతారని కావునా పాఠశాలను విలీనాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు.

విద్యార్థులు చదువులో ప్రతిభ చూపాలి

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్న స్థాయికు ఎదగాలని డోకులపాడు మాజీ సర్పంచ్ అంబటి రామక్రిష్ణ అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మోడల్ పేపర్ బుక్ యుటిఎఫ్ శాఖ సౌజన్యంలో స్నేహకళ మండలి ఆర్థిక సహకారంతో 25 మందికి పోటీ పరీక్ష మోడల్ పేపర్ బుక్ అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మీ, యుటిఎఫ్ ప్రతినిధి ధిల్లేశ్వరరావు, పి.మోహనరావు, తిరుపతి, రమేష్, బాలక్రిష్ణలు పాల్గొన్నారు.

రాజకీయ ఉనికి కోసమే చింతాడ విమర్శలు

- 30 వేల కోట్లతో పరిశ్రమ ఏర్పాటు
- యువతకు 20 లక్షల ఉద్యోగాలే మా లక్ష్యం
- చింతాడ వ్యాఖ్యలను తిప్పికొట్టిన టీడీపీ

విశాలాంధ్ర - ఆమదాలవలస: టీడీపీ ఎమ్మెల్యే రవికుమార్‌ను, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులను మీ రాజకీయ ఉనికి కోసం విమర్శిం చటం తగదని ఆ స్థాయి చింతాడ రవి కుమార్‌కి లేదని టీడీపీ నాయకులు తమ్మినేని విద్యాసాగర్ అన్నారు. సోమవారం టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వైసిపి విమర్శలను తిప్పి కొట్టారు. రాజకీయ ఉనికి కోసం విజినరీ నాయ కులను విమర్శిస్తే ప్రజలు మిమ్మల్ని సహించబోరని వైసిపి వారు తెలుసుకోవాలన్నారు. నిన్నమొన్న చింతాడ రవికుమార్‌కు పార్టీ పదవి ఇచ్చారని ఇంకా పురిటి వాసనలు వదలక ముందే విమర్శలకు దిగడం మంచిది కాదని హితవు పలికారు. వైసిపి హయాంలో 125 కంపెనీలు వెనుకకు తరలిపోతే కనీసం స్పందించని మీరు చంద్రబాబు దావోస్ పర్యటన కోసం విమర్శిస్తారా అని నిలదీశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడు నెలల్లోనే సుమారు 19 కంపెనీలు 6,33 726 వేలకోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయని అలాగే 4,08,285 ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉన్నాయని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుం దన్నారు. పరిశ్రమల స్థాపనకు ఏపీ స్వర్గధామిగా భావించి ప్రసిద్ధిగాంచిన దిగ్గజాలు ఆంధ్ర ప్రదేశంలో పెట్టుబడులకు వస్తుండడం చూసి వైసిపి వారికి గుండెల్లో వణుకు పుట్టిందని విమర్శిం చారు. ఆముదాలవలస సర్వ తోముఖాభివృద్ధికి 30 వేల కోట్ల రూపాయలతో క్రిటీ కల్ థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ఎమ్మెల్యే రవి కుమార్ కృషి చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. రాజకీయ ప్రాబల్యం కోసం వైసిపి నాయకులు చింతాడ రవికుమార్ చౌక బారు విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. సమా వేశంలో సంపదరావు, మురళీధర్ రావు, బోర గోవిందరావు, తంగి గురయ్య, నూకరాజు పాల్గొన్నారు.

పాఠశాలల్లో సూర్య నమస్కారాలు

విశాలాంధ్ర - సంతబొమ్మాలి: సంతబొమ్మాలి మండలంలో గల పలు పాఠశాలలో సోమవారం సూర్య నమస్కారాలు చేశారు. దండు గోపాలపురం, బోరుభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, సంతబొమ్మాలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సంతబొమ్మాలి ఎంపీ యూపీ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో పాటు, ఎంఈఓలు చిన్నవాడు, అర్జునుడు సూర్య నమస్కారాలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు కోత చైతన్య, పి.రామకృష్ణ, బరాటం కామరాజు, డాక్టర్ ఎ.రామారావు, ఉపాధ్యాయులు టి.భాస్కరరావు, బాడన రాజు, లకినాన వెంకటరమణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - మందస: పాడి రైతులు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మందస, హరిపురం పశు వైద్యాధికారులు డాక్టర్ దువ్వాడ శ్రీకాంత్, డాక్టర్ కిల్లి ఉమాభారతిలు అన్నారు. సోమవారం మండలం జిల్లుండ, బీపి సచివాల యాలలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. పాడి రైతులకు పశు పోషణలో తీసుకోవాల్సిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పల్లి చంద్రయ్య, కుప్పాయి కూర్మారావు, గార వెంకటరావు, గార కూర్మారావు తదితర పాడి రైతులతో పాటు సిబ్బంది ధర్మేంద్ర, ధనుంజయరావు, బాలకృష్ణ, శ్రీను, సంతోషి, హరికృష్ణ, కళ్యాణ్, నేతాజీ, లక్ష్మి, పార్వతి, రాజ్యలక్ష్మి, ఉమా, మురళి, ఇంతియాజ్, పురుషోత్తం, శ్రావణి పాల్గొన్నారు.

ఐతమ్ ఐటి విద్యార్థులకు శిక్షణ

విశాలాంధ్ర - టెక్కలి: ఆదిత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల రెండో ఏడాది బిటెక్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఐటి)కి చెందిన 190 మంది విద్యార్థులకు ఈనెల 20 నుండి ఫిబ్రవరి 8 వరకు వెబ్ టెక్నాలజీస్ యూజింగ్ డిజం అనే అంశంపై రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సిఎంస్ ఎక్సలెన్స్ ల్యాబ్ ద్వారా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్టు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాస రావు, ఐటి హెచ్ఐడి డాక్టర్ బి.రమేష్నాయుడు, ఎపిఎస్-ఎస్‌డిసి స్పాక్ డాక్టర్ బి.రామారావు, ట్రెనర్ టి.సుకన్య, ఐటి కో-ఆర్డినేటర్ జె.చిరంజీవి, సిఎంస్ సెక్షన్ కో-ఆర్డినే టటర్ కె.బి.అనూష, విద్యార్థులు పాల్గొన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర - కొత్తూరు: కొత్తూరు నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద శ్రీకాకుళం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కొత్తూరు సీఐ చింతాడ ప్రసాద్ పర్యవేక్షణలో సర్కిల్ సిబ్బంది వాహనదారులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ లేని వారిని, డాక్యుమెంట్స్ లేని సుమారు 50 వాహనాలను స్టేషన్ వద్దకు తరలించి వారికి నిబంధనలపై అవగాహన కల్పించారు. ప్రతీఒక్కరూ హెల్మెట్లను తప్పనిసరిగా వాడాలని సూచించారు.

డివైడర్‌పై నిద్రిస్తున్న అపరిచితులు

విశాలాంధ్ర - నరసన్నపేట: పట్టణంలోని రహదారి మధ్యలో ఉన్న డివైడర్‌పై అపరిచితులు రాత్రి వేళల్లో నిద్రిస్తున్నారు. స్థానిక ఆర్.టి.సి కాంప్లెక్స్ ముందు ఉన్న డివైడర్‌పై గుర్తు తెలియని వ్యక్తులు నిద్రించటం వలన ప్రమాదాలు జరిగే పరిస్థితి ఏర్పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. పట్టణంలో రాత్రి వేళల్లో పహారా నిర్వహించే పోలీసులు ఇలాంటి వారిని గుర్తించి, సురక్షిత ప్రాంతాల్లో నిద్రించేలా చర్యలు తీసుకోవాలని, లేని ఎడల రహదారి ప్రమాదాలు జరుగుతాయని పట్టణ ప్రజలు అంటున్నారు.

అర్జీలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : అర్జీలు పెండింగ్ లేకుండా పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి ఆయన సోమవారం అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిష్కరించిన అర్జీలకు ఖచ్చిత మైన సమాచారం ఉండాలన్నారు. స్వీకరించిన వారిలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, ఉప కలెక్టర్లు పద్మావతి, ఆర్.డి.ఓ. కె.సాయి ప్రత్యూష, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, జడ్పీ సీఈవో ఎల్ఎన్ వి శ్రీధర్ రాజ ఉన్నారు. ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో జిల్లా అధికారులు అందరూ పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనకు ఆంధ్రప్రదేశ్ స్వర్గధామి

విశాలాంధ్ర - టెక్కలి : రాష్ట్ర టిడిపి పార్టీ ఆదేశాలు మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు సోమవారం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశాన్ని మండల నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన విజయవంతం అయ్యిందని, వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందిని అన్నారు. జగన్ రెడ్డి నిర్వాకానికి అంధకారంలోకి వెళ్ళిన పారిశ్రామిక రంగానికి నూతన వెలుగులు తీసుకురావడం కోసం తండ్రికొడుకులు రేయింబవళ్ళు కష్టపడుతున్నారు. నాడు తెలుగు ప్రజలకు మొదటిసారి ఐటీని పరిచయం చేసి తెలుగువాడి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంగా ఎముకలను కొరికే చలిని (-6డి) సైతం లెక్కచేయకుండా రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం తీసుకురావడానికి దావోస్ నడి వీధుల్లో సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ పడిన శ్రమ సత్ఫలితాలనిస్తున్నాయి. వెళ్ళిన ప్రతి చోట రెడ్ కార్పెట్ వేసి చంద్రబాబు, లోకేష్ కి పారిశ్రామికవేత్తలు స్వాగతం పలికారు. రాష్ట్రంలో ఉన్న అపార వనరులు, మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ పాలసీల గురించి పారిశ్రామికవేత్తలకు వివరించి పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ అనువైన రాష్ట్రమని ఆహ్వానించారు. భేటీ అయిన ప్రతీ పారిశ్రామికవేత్త తమ ఎగ్జిక్యూటివ్ మెంబర్లతో చర్చించి తప్పకుండా రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెడతామని సానుకూలంగా స్పందించారన్నారు. మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్, టాటా చైర్మన్ చంద్రశేఖరన్ వంటి ప్రపంచ దిగ్గజాలు సీఎం చంద్రబాబు విజన్ ను మెచ్చుకోవడం, రాష్ట్రంలో పెట్టుబడి పెడతానని హామీ ఇవ్వడం చంద్రబాబు విజన్ 2047 విజయాన్ని సూచిస్తుందని అన్నారు. 2014లో విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని కాపాడేందుకు విశాఖలో 3 సార్లు పెట్టుబడుల సదస్సును నిర్వహించి, దావోస్, దక్షిణ కొరియా వంటి దేశాల్లో పర్యటించి అన్ని రంగాల్లో కలిపి రూ.11.77 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చి ఏపీని బ్రాండ్ ఏపీగా తీర్చిదిద్దుతున్నారన్నారు. 2019లో వైసీపీ వచ్చాక బ్రాండ్ ఏపీ గా ఉన్న మన రాష్ట్రాన్ని బిల్డప్ ఏపీ గా జగన్ రెడ్డి మారిస్తే తిరిగి సన్ రైజ్ ఏపీగా నేడు చంద్రబాబు మార్చారన్నారు. ఇప్పటికే రాష్ట్రానికి రూ.5 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులుతో సుమారు 50 కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయిని, ఇప్పటికే అనేక కంపెనీలు తమ కార్యకలాపాలు మొదలు పెట్టాయిని, యువతకు 40 వేల మందికి ఉద్యోగావకాశాలు లభించాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు హనుమంతు రామకృష్ణ, మామిడి రాము, కోళ్ల లవకుమార్,రెయ్యి ప్రీతీష్ చంద్ర,దల్లి ప్రసాద్ రెడ్డి, ప్రఫుల్ల పరిడ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మండల టీడీపీ నేతలు

విశాలాంధ్ర - పొందూరు : తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కొంచాడ కోటీశ్వరరావు ఇటీవల మృతి పట్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిగిలివల్లి రామ్మోహన్ రావుతో కూడిన టీడీపీ నేతల బృందం మృతుల కుటుంబాలను పరా మర్శించారు. పార్టీ కష్టకాలంలో సహితం ముందుండి పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన కొంచార కోటీశ్వరరావు కూల్పోవడం మండల పార్టీ దురదృష్టం గా భావించింది. కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోయిన సభ్యులందరూ పార్టీ అండగా ఉంటాదని ఓదార్చారు. ధైర్యాన్ని కూల్పోకుండా కోటేశ్వరరావు ఆశయ సాధన కోసం కుటుంబ సభ్యులు నిలవాలని కోరారు. మృతుడు చేసిన పార్టీకి త్యాగాలు మరువలేమన్నారు. ధైర్యంతో కుటుంబాన్ని నెట్టివేసుకురావాలని మృతుడి కుమారుడకు భుజం తట్టి ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత కార్యదర్శి బలగ శంకర భాస్కరరావు, మాజీ ఏఎంసీ చైర్మన్, టిడిపి సీనియర్ నేత అన్నెపు రాము, జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి కొంచాడ సిమ్మి నాయుడు లతో కూడిన కూటమి నేతలు పరామర్శించారు.

జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోండి

విశాలాంధ్ర - టెక్కలి : జాతీయ లోక్ అదాలత్ ను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఫుల్ అడిషనల్ చార్జి సీనియర్ సివిల్ జడ్జి జై శ్రీనివాస రావు అన్నారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం వారి ఆదేశాలు మేరకు కోర్టుల సముదాయంలో తే 08.03.2025 ది శనివారం ఉదయం గం.10.30ల నుండి జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు సోమవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ లోక్ అదాలత్ లో రాజీకి అనుకూలమైన అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు ఇరు పార్టీల అంగీకారంతో పరిష్కరించబడునని, ఈ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలని, రాజీయే రాజమార్గమని, రాజీకి వీలైనన్ని ఎక్కువ కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలని, లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అని ఆయన తెలియజేశారు. అలాగే లోక్ అదాలత్ లో సివిల్ కేసులు పరిష్కారమైతే కోర్ట ఫీజు కూడా వాపసు ఇవ్వబడునని తెలిపారు.

రథ సప్తమి ఉత్సవాల్లో పిల్లల సంక్షేమానికి పూర్తి ప్రాధాన్యత కల్పించండి

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

విశాలాంధ్ర - శ్రీకాకుళం : వచ్చేనెల నాలుగున అరసవిల్లి శ్రీ సూర్యనారాయణ స్వామివారి దేవస్థానంలో నిర్వహించనున్న రథసప్తమి వేడుకల్లో భాగంగా బాలల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తగినన్ని ఏర్పాట్లు చేయాలని దేవస్థానం అధికారులకు,జిల్లా ఉన్నతాధికారులకు తమ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు సారధ్యంలో తాము వివిధ సూచనలు, ఆదేశాలు జారీ చేస్తున్నట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఏపిఎస్సిసిఆర్) సభ్యులు గొండు సీతారాం చెప్పారు. సోమవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో సీతారాం మాట్లాడుతూ క్యూలైన్లలో తల్లులు పాలుపెట్టే ప్రత్యేక కేంద్రాలు, గర్భిణీ, బాలింతలకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు, దివ్యాంగ బాలల హక్కుల ఉల్లంఘనలు జరగకుండా దర్శన ఏర్పాట్లు,ట్రై సైకిళ్ళ ఏర్పాటు చేయాలని సూచించారు. చిన్న పిల్లల వైద్యులుండేలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, వేడి పాలు, బిస్కెట్లు విరివిగా పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. అలాగే స్త్రీ, శిశు సంక్షేమ,1098 చైల్డ్ లైన్,కార్మిక శాఖ అధికారులు,సిబ్బంది సమన్వయంతో బాల కార్మికులు, బాలయాచకులు లేకుండా, తప్పిపోయిన పిల్లలను త్వరితగతిన తల్లిదండ్రుల చెంతకు చేర్చేలా ముందస్తు ప్రణాలికలు రూపొందించుకొని బాలల హక్కుల ఉల్లంఘనలు, వారి సంక్షేమానికి పెద్ద పేట వేసి రథసప్తమి వేడుకలు విజయవంతం చేయాలని సీతారాం సూచించారు.

టోల్ ప్లాజ్ వద్ద కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - కవిటి : జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు సందర్భంగా సోమవారం కరపాడు టోల్ ప్లాజ్ వద్ద సోంపేట ఆరోగ్యవరం కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచితి కంటి వైద్య శిబిరం నిర్వ హించారు. ఇందులో వినియోగదారులు, వాహన డ్రైవర్లు మరియు టోల్ సిబ్బంది సు మారు 157 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. వాళ్లకు ఉచితంగా కంటి చుక్కలు మందులు, అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భైరిపురం ఎన్హెచ్ఎఐ పీడీ దర్ని ప్రకాష్, ఆర్ సాహు, ప్రాజెక్టు మేనేజర్ సెంధిల్ కుమార్, వివికెవి ప్రసాద్, టోల్ ప్లాజ్ మేనేజర్ అనీష్ జాన్, కొప్పాల రవి, కె.కిరణ్ కుమార్, బండి చిన్ని, రమేష్బాబు, టోల్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ రహదారి పనులు ప్రారంభం

విశాలాంధ్ర - రణస్థలం : మండల కేంద్రం శ్రీకాకుళం జిల్లాకే తలమానికం... రణస్థలం లేనిదే జిల్లానే ఊహించుకోలేమని జిల్లాలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులకు తెలుసు.. గత ప్రభుత్వం జిల్లాలను పెంచే సమయములో విజయనగరం పార్లమెంట్ పరిధిలో ఉన్న ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజక వర్గాన్ని విజయనగరం జిల్లాలో కలపడానికి ప్రతిపాదనలు చేసినా ఎచ్చెర్లను విజయనగరం లోకి ఇవ్వడానికి శ్రీకాకుళం నాయకులు ఒప్పుకోలేదు.. అంత ప్రాధాన్యత రణస్థలం ప్రాంతానికి ఉంది.. ఇక్కడ పరిశ్రమలు.. ఉండడమే కాదు..వ్యాపార కేంద్రంగా.. మంచి ప్రజలు.. ఇలాంటి సానుకూల వాతావరణం వలన చుట్టుపక్కల వారే కాకుండా ఇతర ప్రాంతాల వారు వచ్చి వ్యాపారాల కోసం స్థిరనివాసల కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి భవనాలు నిర్మించుకుని జీవిస్తున్నారు.. ఈ పరిస్థితుల్లో అప్పట్లో బైపాస్ రావడం కూడా మంచి పరిణామంగా భావించారు.. అయితే కొన్ని కారణాల వలన బైపాస్ ఆగి ఫ్లై ఓవర్ వచ్చింది.. దీంతో చాలామంది ఆందోళన వ్యక్తం చేసిన ఆగలేదు. చివరికి పనులు ప్రారంభ అయ్యాయి.. ఇదే పరిస్థితుల్లో విశాఖపట్నం నుండి ఖరగపూర్ కొత్తగా మండల పరిధిలో తీరానికి సమీపములో గ్రీన్‌ఫీల్డ్ హైవే మంజూరు అయింది.

మర్రిపాడులో పశువైద్య శిబిరం

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : పాడి రైతులు కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సూరాడ మోహనరావు అన్నారు. సోమవారం మరిప్రాడులో పశు వైద్య శిబిరం నిర్వహించారు. పాడి రైతులకు ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గూడ గిరిజ ఈశ్వరరావు, ఎంపిటిసి పి.సుగుణ, పి.సాంబమూర్తి, ఎం.నారాయణ, ఆర్.శాంత మూర్తి, ఎల్.భీమారావులు పాల్గొన్నారు.

సారవకోటలో సూర్య నమస్కార కార్యక్రమాలు

విశాలాంధ్ర - జలుమూరు : రథసప్తమి రాష్ట్ర పండగ ప్రభుత్వం గుర్తించడంతో శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సూర్య నమస్కార కార్యక్రమాలు నిర్వహించాలని ఇచ్చిన ఆదేశం మేరకు మండల కేంద్రం సారవకోట కేజీబీవీ పాఠశాలలో సోమవారం ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. తరుణ్ నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో సూర్య నమస్కారాలు కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. మండల విద్యాశాఖ అధికారి మద్దు వెంకటరమణ వీటిని తిలకించారు. ఆయనతో పాటు ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ పట్నాయక్ ఉపాధ్యాయ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

వంజంగి సర్పంచ్ సత్యవతి మృతి

విశాలాంధ్ర - ఆమదాలవలస : మండలం లోని వంజంగి గ్రామ సర్పంచ్ బెండి సత్యవతి(45) సోమవారం మధ్యాహ్నం మృతి చెందారు. ఈమె గత కొంతకాలంగా అనా రోగ్యంతో బాధపడుతూ సోమ వారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు. సత్యవతి భర్త బెండి గోవిందరావు జడ్పి టిసి గా ఉన్నారు. గోవిందరావు సహకార చక్కెర కర్మాగారం డైరెక్టర్ గాను, గ్రామ సర్పంచ్ గా మండల నాయకునిగా ప్రస్తుతం జడ్పిటిసిగా కొనసాగుతున్నారు. బంధువులు సన్నిహితుల సందర్శనార్థం గ్రామంలోని ఆమె పార్థీ దేవదేహాన్ని ఉంచారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని పలువురు తెలిపారు. మంగళవారం ఉదయం వంజంగి గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

వేతనం రూ.300 వచ్చేలా పనులు చేయాలి

విశాలాంధ్ర - కవిటి : ఉపాధి కూలీలకు రోజువారి వేతనం రూ.300 వచ్చేలా పనులు చేయించాలని మాజీ జడ్పీటీసీ బెందాళం రమేష్ అన్నారు. ఈ మేరకు సోమవారం పెద్ద మెళియాపుట్టుగలో కొబ్బరి తోటల్లో కంద కాలు పనులను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గ్రామాల్లో వలసలు తగ్గాయని, వారికి పూర్తి స్థాయి వేతనం వస్తే వలసలను పూర్తిగా నివారించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మానేక శంకరరావు, మాజీ సర్పంచ్ ఆరంగి. మధుబాబు, బెందాళం సురేష్, వజ్జ రంగారావు, ఉపాధి సిబ్బంది, వేతనదారులు పాల్గొన్నారు.

ప్రతిభ కనభరిచిన విద్యార్థులకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - పలాస : పదవ తరగతిలో ప్రతిభ కనభరిచిన విద్యార్థులకు తన వంతుగా ఆర్థిక సహాయం అందిస్తానని టిడిపి తెలుగు యువత అధ్యక్షులు కిక్కిరి డిల్లీరావు అన్నారు. పలాస మండలం బొడ్డపాడు ప్రాథమిక పరిషత్ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గణతంత్రదినోత్సవం సందర్భంగా డిల్లీరావు పాల్గొని మాట్లాడారు. 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనభరిచిన వారికి 50 వేల రూపాయలు విరాళంగా అందించడం జరుగుతుందని ప్రకటించారు. విద్య ద్వారానే అన్ని రంగాలలో రాణించే అవకాశం ఉందని అందు కోసం విద్యకు అత్యంత ప్రాధన్యత ఇవ్వాలని అన్నారు. చదువులో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశ్యంతో తాను ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ పోతనపల్లి గణపతి, హెచ్ఎం వీర్రాజు, జిల్లా పరిషత్ పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ గర్తం తులసీరావు, వైస్ చైర్మన్ మురిపించే ధనలక్ష్మి, సర్పంచ్ తామాడ మధన్, ఉపాధ్యాయులు తులసి, రాంజీ పాల్గొన్నారు.

నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దండి : ఎంపీడీవో సూర్యానారాయణ

విశాలాంధ్ర - మందస : వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రవేశపెట్టిన ఉల్లాస్ పథకాన్ని క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయాలని ఎంపీడీఓ సూర్యనారాయణ సూచించారు. మందస మండల స్థాయి ఉల్లాస్ రెండవ విడత వాలంటీర్లు శిక్షణా తరగతులను మండల పరిషత్ సమావేశ మందిరం లో సోమవారం నిర్వహించారు.. ఈ సందర్భంగ్గా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, ఆరోగ్య సంరక్షణ అవగాహన, కుటుంబ సంక్షేమంతో పాటు తదితర జీవన నైపుణ్యాలతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటమే ఉల్లాస్ పథకం లక్ష్యామన్నారు. వృత్తి నైపుణ్య అభివృద్ధి, ప్రాథమిక విద్య, సమానత్వాన్ని అందించటంతో పాటు సంపూర్ణ వయోజన విద్య కోర్సుల ద్వారా నిరంతర విద్యను ప్రోత్సహించడం ఉల్లాస్ పథకం లక్ష్యాలను వివరించారు. స్వచ్ఛంద టీచర్లు గుర్తించి ఉల్లాస్ యాప్‌లో నమోదు చేసిన గ్రామాల్లోని నిరక్షరాస్యులకు తరగతులను ప్రారంభించాలన్నారు.తరగతుల నిర్వహణకు పాఠశాలల్లో, ప్రభుత్వ, కమ్యూనిటీ కార్యాలయాల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో అనుకూలమైన ప్రాంతాలలోని గదులను గుర్తించాలన్నారు. నిరక్షరాస్యులకు ప్రతిరోజు 2 గంటలపాటు మొత్తం 200 గంటల బోధన నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, సామాజిక కార్యకర్తలు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ.బి.రుషేశ్వరరావు, ఈఓ ఆర్ డి జయప్రకాశ్ ఏపి.ఎం, పైడి కూర్మారావు, వి. జీవన్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

3న వైభవముగా ప్రతిష్ఠ మహోత్సవం

విశాలాంధ్ర - రణస్థలం : శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం కోస్టా గ్రామ పరిధిలో ఫిబ్రవరి మూడవ తేదీ నుండి 7వ తేదీ వరకు శ్రీకృష్ణ చైతన్య మఠం ఆశ్రమము లో అత్యంత వైభవముగా ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం నిర్వహించబడతాయని, శ్రీ త్రిదండి స్వామి భక్తి సౌధవ కేశవ గోస్వామి మహారాజ్ సోమవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుండి వేలాదిమంది భక్తులు విశిష్టమైనటువంటి స్వామీజీలు పీఠాధిపతులు వస్తున్నారని ఎక్కడా లేని విధంగా ఈ ప్రాంతంలో ఈ యొక్క భగవంతుని ఆలయాన్ని నిర్మితమైనది కావున చుట్టుపక్కల గ్రామ ప్రజలు అందరూ కూడా ఈ ఐదు రోజులు స్వామివారిని దర్శించుకొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి సేవలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ప్రాచీన సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడమే ఇంటాక్ కర్తవ్యం

జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసినాయుడు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : భారత జాతీయ కళలు సంస్కృతి వారసత్వ సంస్థ ఇంటాక్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శ్రీకాకుళం విభాగము అదనపు కన్వీనర్ వావిలపల్లి జగన్నాథ నాయుడు మరియు సభ్యులు న్యాయస్థానం ప్రాంగణంలో 1910లో నిర్మించిన ప్రాచీన న్యాయ సంస్థ భవనాలను సందర్శించారు. ఈ సుందర భవనాన్ని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వం స్వీకరిస్తే మంచిదని వారు అభిప్రాయపడ్డారు. ఈ సంద ర్భంగా వారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసి నాయుడుకు ఇంటాక్ ప్రచురించిన శ్రీకాకుళం జిల్లా సాంస్కృతిక సమాహారమైన పుస్తకాన్ని కానుకగా అందజేశారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటాక్ శ్రీకాకుళం విభాగం ప్రాచీన సంస్కృతి కళలు మరియు వారసత్వ సంపదల పరిరక్షణ కోసం చేస్తున్నటువంటి కృషి ప్రశంసనీయమని ఈ విషయాన్ని తమ ఆసక్తి మేరకు తెలుసుకుంటూ ఉన్నామని అందుకు ఇంటాక్ బృందానికి అభినందనలు అని చెప్పారు. ఈ బృందంలో ఇంటాక్ సీనియర్ సభ్యులు కొమ్ము రమణమూర్తి , పొన్నాడ రవికుమార్, న్యాయవాది గేదెల ఇందిరా ప్రసాద్ మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాన కృష్ణ చంద్ ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

సూర్య నమస్కారాలే ఆరోగ్యం

విశాలాంధ్ర - హిరమండలం : సూర్య నమస్కారాలు తోనే ఆరోగ్యంగా జీవించగలమని ఎంపీడీఓ ఆర్ కాళీ ప్రసాద్ రావు అన్నారు. జిల్లా అధికారులఆదేశాలు మేరకు మండలం లోని 13 సచివాలయల్లో ను, ఎంపీడీఓ కార్యాలయం అవార్డ ములో సూర్య నమస్కారములు సచివాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది సోమవారం ఉదయం సూర్య నమస్కారం ములు చేశారు. ఈసందర్భంగా యోగ, ఆసనాలు వ్యాయామం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కాళీ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతీ ఉదయం సూర్యడు ఉదయించిన వేళ సూర్య నమస్కారం ములు యోగ వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్యం గా నిండు నూరేళ్లు జీవించవచ్చని ప్రజలంతా ఈ విషయం పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, హిరమండలం పంచాయతీ ఈఓ తంపహరికృష్ణ, ఎంపీడీఓ కార్యాలయ ఏఓ శ్రీనివాస్ రావు, ఈఓపిఆర్‌డి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

కళ్లాల్లో ధాన్యం... కళ్లల్లో దైన్యం

- టార్గెట్‌లు పెంచని ప్రభుత్వం - చేతులెత్తేస్తున్న మిల్లర్లు

- లబోదిబోమంటున్న రైతులు

విశాలాంధ్ర - సోంపేట : రైతన్నకు ఎటు చూసినా కష్టాలే తప్పా సౌకర్యాలు మాత్రం నామమాత్రమే అయ్యాయి. ప్రస్తుత ఖరీఫ్ వరి పంటకు సంబంధించి కోతల సమయంలో వరుణడు ఆగ్రహించి చాలా వరకు చేతికొచ్చిన పంటలు తడిసిపోగా చేతికొచ్చిన పంట అమ్ముకుందామంటే అధికార యంత్రాంగం సహకరించడం లేదన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. మొన్నటి వరకు సోంపేట, కంచిలి తదితర మండలాల్లో ధాన్యం కొనుగోళ్లు చకచకా సాగినప్పటికీ ప్రస్తుతం లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వానికి విక్రయించుకునేందుకు టార్గెట్‌లు అయాపోయాంటూ, బ్యాంక్ గ్యారెంటీలు లేవంటూ మిల్లర్లు మోకాలడ్డడంతో రైతన్నలకు ఏమి చేయాలో పాలుపోక లబోదిబోమంటున్నారు. సోంపేట మండలంలో వరి కోతల సమయంలో కురిసిన భారీ వర్షాల వలన పొలాల్లో నీరు చేరి బీల ప్రాంతం బురదమయం కావడంతో దాని పరిసరాల్లో బారువ, లక్కవరం, పలాసపురం, బెంకిలి, జింకిభద్ర, కంచిలి మండలంలో కొల్లూరు, కర్తలి, మఠం సరియాపల్లి, తదితర గ్రామాల్లోను ధాన్యం విక్రయాలు ఆలస్యమైన సంగతి విధితమే. ఈ పరిస్థితుల్లో ఇప్పుడిప్పుడే పొలాలు ఎండడంతో రైతులు తమ ధాన్యాన్ని బయటకు తీసుకు రాగలుగుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో నేరుగా ప్రభుత్వానికి విక్రయించుకునేందుకు రైతులు చేస్తున్న ప్రయత్నాలకు మిల్లర్లుకు బ్యాంకు గ్యారెంటీలు పూర్తి కావడం, అలాగే టార్గెట్‌లు కూడా పూర్తి కావడంతో మిల్లర్లు కొనలేమంటూ చేతులెత్తేస్తున్నారు. దీంతో బాధిత రైతాంగం లబోదిబోమంటుంది. ఈ ఏడాది దిగుబడులు కూడా ఓ మాదిరిగా పెరగడంతో ఆ మేరకు మిల్లర్లుకు ఉన్నతాధికారులు టార్గెట్‌లు పెంచకపోవడంతో దాని పరిస్థితి రైతుల ధాన్యం విక్రయాలపై పడుతోంది. సోంపేట మండలంలో వ్యవసాయ శాఖ అధికారుల అంచనాల మేరకు సుమారు 18వేల టన్నులు ధాన్యం దిగుబడి ఉంటుందని పేర్కొంటున్నారు. అయితే ఈ ఏడాది ప్రభుత్వం కేవలం 11,324 మెట్రిక్ టన్నులకు మాత్రమే అనుమతినిచ్చింది. ఇప్పటి వరకు 10,134 టన్నులు మాత్రమే ప్రభుత్వం ద్వారా రైతులు విక్రయించుకోగలిగారు. మిగతా 1200 మెట్రిక్ టన్నులు మిగిలి ఉన్నప్పటికీ అనేక గ్రామాల్లో ధాన్యం బస్తాలు పొలాల్లోను, పాఠశాలల్లోను, గ్రామ సచివాలయాల అరుగులపైన భారీ స్థాయిలోనే మూలుగుతున్నాయి. కనీసం 3,700 టన్నులు టార్గెట్ పెంచాల్సిన అవసరం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. కనీసం 3వేల టన్నులు పెంచినా రైతులకు న్యాయం చేసే పరిస్థితి ఉంటుంది. ప్రభుత్వ ఉన్నతాధికారులు మాత్రం టార్గెట్‌లు పెంచడంలో మౌనం దాల్చడంతో ఎక్కడి ధాన్యాలు అక్కడే మూలుగుతున్నాయి. సోంపేట మండలంలో 2022 ఖరీఫ్ సీజన్‌లో 13,500 మెట్రిక్ టన్నులు కొనుగోలుకు మిల్లర్లుకు టార్గెట్‌లు నిర్ణయించగా ఈ ఏడాది మాత్రం 11,324 టన్నులకు టార్గెట్ నిర్ణయించడం రైతులకు తీవ్ర సమస్యగా మారింది. కంచిలి మండలం పరిస్థితి గమనిస్తే ఈ మండలంలో నాలుగు ధాన్యం మిల్లులకు గాను కర్తలి వద్ద నున్న స్వప్న ట్రేడర్స్ టార్గెట్ ఇప్పటికే పూర్తయినట్టు తెలుస్తోంది. ఈ మండలంలో సుమారు 16వేల మెట్రిక్ టన్నుల ధాన్యం విక్రయానికి అవకాశం ఉండగా పౌర సరఫరాల శాఖ మాత్రం 11267 మెట్రిక్ టన్నులు మాత్రమే టార్గెట్ ఇవ్వడం గమనార్హం. అయితే ఈ మండలంలో రైతులు ధాన్యం విక్రయాలు వ్యవసాయ శాఖ గణాంకాల ప్రకారం ఇప్పటి వరకు 6800 మెట్రిక్ టన్నులు మాత్రమే జరగడం గమనించదగ్గ విషయం. సోంపేట, కంచిలి మండలాల్లో మిల్లర్ల బ్యాంక్ గ్యారెంటీలు పూర్తి కావడం మరో సమస్యగా మారింది. ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగవంతం చేసేందుకు మిల్లర్లు ప్రభుత్వానికి బ్యాంకు గ్యారెంటీలు ఇవ్వడంలో తాత్సారం చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంలో సివిల్ సప్లయ్ అధికారులు మిల్లర్లపై కనీస ఒత్తిడి చేయకపోవడం రైతులకు శాపంగా మారింది. కొనుగోలు చేసిన ధాన్యం బియ్యంగా మార్చి వాటిని నత్తనడకగా ఫుడ్ కార్పోరేషన్ గొడౌంలకు చేరవేయడం దాని ద్వారా వచ్చే మొత్తాన్ని మాత్రమే బ్యాంకు గ్యారెంటీగా చూపడంతో ఈ పరిస్థితి రైతులకు తీవ్ర ఇబ్బందికరంగా మారుతోంది. ప్రైవేట్ వ్యాపారులు సుదూర ప్రాంతాల నుంచి లారీల లోడుతో వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో చాలా మంది మిల్లర్లు రైతు సహాయ కేంద్రాల్లో కొంత మంది సిబ్బంది చురుకైన పాత్ర పోషిస్తున్నట్లు తెలిసింది. రైతుల విషయంలో మాత్రం శీతకన్ను వేయడంతో ధాన్యాలు విక్రయించుకోలేక పొలాల్లోనే విడిచిపెడుతూ అడవి పందుల బెడదతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. ఈ రెండు మండలాల్లో రైతులు వ్యవసాయ శాఖ అధికారులపై తీవ్ర ఒత్తిడిలు చేస్తున్నప్పటికీ ఆయా అధికారులు చేస్తున్న ప్రయత్నాలకు ఉన్నతాధికారుల నుంచి సానుకూల పరిస్థితులు లేకపోవడం తీవ్ర ఇబ్బందికరంగా మారుతోంది.

పశువులను సంరక్షించుకోవాలి

విశాలాంధ్ర-పలాస: పాడి రైతులు తన పశువులను సంరక్షించుకోవాలని టీడిపి నాయకులు కిక్కర ఢిల్లీరావు అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం సౌజన్యంతో పలాస శాసన సభ్యురాలు గౌతు శిరీష ఆదేశాల మేరకు సోమవారం బొడ్డపాడు గ్రామ పంచాయతీ పశు వైద్యశాల వద్ద నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ,మురుపింటి కుమార్ రాజ్, పోతనపల్లి చిరంజీవి, బొడ్డు మోహన్, తామాడ నరేష్,బుడత కాంతారావు, పోతనపల్లి కాంతారావు, బైనపల్లి గణపతి, పోతనపల్లి మన్మధరావు,బొడ్డు జగన్, తామాడ గంగయ్య, రెయ్య మోహన్, పోతనపల్లి గుణవతి పోతనపల్లి ఉమా, బుడత ఢిల్లేశ్వరరావు, బొడ్డు రామారావు(కజ్జం) పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జీడి కార్మికుల వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-పలాస: జీడి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు పునరుద్దరించాలని కాష్యూ లేబర్ అసోసియేషన్ నాయకులు శిస్టు గోపి, అంబటి ఆనందరావు, ఎస్ గణపతి కోరారు. ఈ మేరకు సోమవారం స్థానిక లేబర్ అధికారి విజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్ఫేర్ పథకం అమలులో లేని కారణంగా కార్మికులు చాలా సంక్షేమ పథకాలు అందుకోలేక పోతున్నారని అన్నారు. డెలివరీ, ఆపరేషన్, హాస్పటలైజేషన్, డెత్ వంటి సమయాలలో ఆర్థిక భరోసా ఉండేది అని తెలిపారు. ఇ యస్ ఐ లాంటి చట్టం అమలులోకి తెస్తే మరిన్ని సౌకర్యాలు జీడి కార్మికులు పొందే అవకాశం ఉందని అన్నారు.ఈ పథకాలు పై వివరంగా అడిగి తెలుసుకున్నారు. వీటి అమలు కోసం భవిష్యత్ లో జీడి కార్మికులతో కలిసి ఆందోళన చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

క్షేత్ర సహాయకుడ్ని నియమించండి

విశాలాంధ్ర-పలాస: పలాస మండలం బొడ్డపాడు గ్రామంలో క్షేత్ర సహాయకుడు లేకపోవడంతో ఉపాధి పనులు జరగడం లేదని, తక్షణమే ఫీల్డ్ అసిస్టెంట్ ను నియమించాలని టిడిపి తెలుగు యువత మండల అధ్యక్షుడు కిక్కర ఢిల్లీరావు కోరారు. పలాస మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వసంత కుమార్, మండల పంచాయతీ విస్తీర్ణాధికారి మెట్ట వైకుంత రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గతంలో పని చేసిన ఫీల్డ్ అసిస్టెంట్ ను విధుల నుంచి తొలగించారని, అప్పటి నుంచి పంచాయితీలో ఉన్న ఉపాధి కూలీలకు ఉపాధి పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గ్రామంలో ఎక్కువ మంది ఉపాధి పనుల పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారని చెప్పారు. అంతే కాకుండా సచివాలయంలో పంచాయితీ కార్యదర్శి లేరని, ఉన్న డిజిటల్ అసిస్టెంట్ ను ఆర్డీవో కార్యాలయానికి తరలించారని దీంతో గ్రామంలో పనులు జరగడం లేదని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇలా అయితే పంచాయితీ అభివృద్ధికి నోచుకోలేదని, తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. దీని పై ఎంపిడిఓ వసంత కుమార్ నేటి నుంచి గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు జరిగేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

ఏకగ్రీవంగా పట్టుశాలి సంక్షేమ సంఘం కార్యవర్గం

విశాలాంధ్ర-పొందూరు: పొందూరు మండలం పట్టుశాలి సామాజికవర్గ సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మండలకేంద్రం లోని పట్టుశాలి కళ్యాణమంటపంలో పట్టుశాలి సామాజికవర్గ పెద్దల సమక్షంలో జరిగిన ఎన్నికలల్లో అధ్యక్షునిగా పూంద్రు రామకృష్ణ ప్రధానకార్యదర్శిగా పొలిశెట్టి సూర్యం, ఉపాధ్యక్షునిగా కోరుకొండ రాజశేఖర్, సహాయ కార్యదర్శిగా మాడుగుల రామకృష్ణ, కోశాధికారిగా, బందారు గణేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ ఎన్నిక పట్ల మండల టీడీపీ అధ్యక్షులు చిగిలిపల్లి రామ్మోహన్, పట్టణపార్టీ అధ్యక్షులు అనకాపల్లి శ్రీ రంగనాయకులు(చినరంగ) ఎంపీటీసీ ఫోర్ ప్రతినిధి బాడాన శేషగిరి నాయుడులు, ఎంపిక పట్ల తదితరులు అభినందనలు తెలిపారు.

పిజిఆర్ఎస్ అర్జీలు సత్వరమే పరిష్కరించాలి

విశాలాంధ్ర- శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ప్రజా ఫిర్యాదుల స్వీకరణ పరిష్కార వేదిక కార్రక్మామంలో (పిజిఆర్ఎస్) స్వీకరించే అర్జీలు సత్వరమే పరిష్కరించాలని, ఆయా పిర్యాదులు కు ప్రాధాన్యత ఇచ్చి, చట్ట ప్రకారం పరిష్కారానికి చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ మరియు పరిష్కార కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి 54 మంది ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదు దారుల అర్జీలు, వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు తక్షణమే తెలియపరిచి చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ వృద్దులు, వికలాంగుల అర్జీ దారులు వద్దకు స్వయంగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పి అధికారులను ఆదేశించారు.

వీఆర్ గూడెంలో పరిసరాల పరిశుభ్రత

విశాలాంధ్ర-పొందూరు: మండలం వీఆర్ గూడెం గ్రామంలో సోమవారం స్థానిక సర్పంచ్ అమ్మాయమ్మ ఆధ్వర్యంలో మెరుగైన పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో కాలువాల్లో పేరుకుపోయిన మురికిని వెలికి తీశారు. పురవీధుల్లో బ్లీచింగ్ జల్లి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి భాను ప్రకాష్, సువ్వారి మధుసూదన రావు,వైస్ ప్రెసిడెంట్ ప్రతినిధి సువ్వారీ గోవిందరావు లతోపాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కోల్ ఇండియా సహకారంతో రోటరీ సామాజిక కార్యక్రమాలు

విశాలాంధ్ర-సోంపేట: భారత ప్రభుత్వ సంస్థ కోల్ ఇండియా లిమిటెడ్ ఆర్థిక సహకారంతో రోటరీక్లబ్ పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు రోటరీ గవర్నర్ ఆర్.విసుబ్బారావు (దత్త) పేర్కొన్నారు. సోంపేట రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన పలువురు పేద మహిళలకు కుట్టుమిషన్లు సోమవారం పంపిణీ చేశారు. ఇందు కోసం రోటరీ ఇంటర్నేషనల్‌కు కోల్ ఇండియా లిమిటెడ్ 200 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో వంద మిషన్లు మంజూరు చేసి పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. లబ్ధిదారులకు 8 రోజుల పాటు శిక్షణ కూడా ఇవ్వడం కూడా జరిగిందని అన్నారు. ఎంతో విలువైన ఈ కుట్టు మిషన్లను దుర్వినియోగం చేయకుండా చక్కగా పని చేసి మెరుగైన ఉపాధి పొందాలని పేర్కొన్నారు. లబ్ధిదారులైన మహిళలతో సహకార సంఘాన్ని ఏర్పాటు చేసి వివిధ సంస్థలకు అవసరమైన దుస్తులను కుట్టేందుకు అవకాశాలు కల్పిస్తామని అన్నారు. మహిళలు కుట్టుపై మరింత నైపుణ్యం పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోంపేట రోటరీ అధ్యక్షుడు చలపతిరావు, పూర్వ అధ్యక్షుడు డాక్టర్ దుద్ది శ్రీనివాసరావు, అసిస్టెంట్ గవర్నర్ రజనీకాంత్, కార్యదర్శి ఈపరి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు జిరాక్స్ కాపీలైనా ఇప్పించండి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: చదువు పూర్తయిన విద్యార్థులు ఉద్యోగాలకు దరఖాస్తు చేసేందుకు వీలుగా కనీసం సర్టిఫికేట్ల జిరాక్స్ కాపీలైనా ఇప్పించాలని హూలే టీచర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు బొడ్డేపల్లి భూపతిరావు కోరారు. డిప్లమో, ఇంజనీరింగ్ తదితర కోర్సులు హూర్తి చేసిన విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంటుతో సంబంధం లేకుండా సర్టిఫికేట్లను ఇప్పిస్తే పేద విద్యార్థులకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ మేరకు ఆర్జీయూకేటీ శ్రీకాకుళం క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ కేవీజీడీ బాలాజీకి ఆయన సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ క్యాంపస్ నుంచి ఇంజనీరింగ్ పూర్తయిన విద్యార్థులకు వెంటనే సర్టిఫికేట్లు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కనీసం సర్టిఫికేట్ల జిరాక్స్ కాపీలు ఇచ్చి పేద విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరం

- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం, ఫలితాలు వెల్లడించడం నేరమని జిల్లా స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ సలహా మండలి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంలో కలెక్టర్ మాట్లాడుతూ ఆడపిల్లల తక్కువ జననాలు సరుబుజ్జిలి, బూర్జ, ఆమదాలవలస, హిరమండలం, సంతబొమ్మాలి మండలాల్లో నమోదవుతున్నాయని వెంటనే ఆయాచోట్ల ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. గడిచిన మూడు నెలల కాల పరిధిలో రిజిస్ట్రేషన్, అబార్షన్, డెలివరీలు పరిశీలించి కారణాలు తెలుసుకోవాలని, ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆదేశించారు. ప్రతి స్కానింగ్ సెంటర్ ఫారం ఎఫ్ తప్పకుండా ఆన్లైన్లో అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బాల బాలికలు ఇద్దరూ సమానమేనని, ఆడపిల్లలు పుట్టడం ఒక వరమని ప్రతి ఒక్కరూ గ్రహించాలని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి టీవీ బాలకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో 114 స్కానింగ్ కేంద్రాలు ఉన్నాయని, కొత్తగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏర్పాటు చేసిన పది స్కానింగ్ కేంద్రాలు మినహా మిగిలిన అన్నిచోట్ల సీసీ కెమెరాలు ఉన్నాయని, ఆయాచోట్ల ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు. రిటైర్డ్ జడ్జి పప్పల జగన్నాధ రావు మాట్లాడుతూ ప్రతి గర్భిణికి ప్రసవానికి ముందు అనంతరం ప్రభుత్వం అందజేసే ప్రోత్సాహకాలను గురించి పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని సూచించారు. అవగాహన లేమి కూడా స్త్రీ పురుష జనాభా నిష్పత్తిలో పెద్ద ఎత్తున తేడాలు రావడానికి కారణమని చెప్పారు. ఎచ్చెర్ల మండలంలో ప్రభుత్వ లేదా ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో అదనపు డిఎంహెచ్వో టి. శ్రీకాంత్, రిటైర్డ్ జిల్లా జడ్జి పప్పల జగన్నాధ రావు, ఐసిడిఎస్ పిడి బి.శాంతి శ్రీ, కమిటీ సభ్యులు వైద్యులు రాజేష్ కుమార్ ప్రధాన్, పి.స్వర్ణలత, విద్యాసాగర్, వివిధ ఎన్జీవో సంఘాల తరపున ఆర్ .శ్రీనివాసరావు, మంత్రి వెంకటస్వామి, రమణమూర్తి, డిఐఓ రామదాసు, డీపీఎంవో బి.రవీంద్ర, డెమో వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వరల్డ్ ఎకనామిక్ ఫారం సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా ఏపీ

- ఏఐ రంగం ప్రోత్సహించేందుకు ప్రపంచ దిగ్గజాలతో సీఎం భేటీ

- ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన విజయవంతం అయిందని, వరల్డ్ ఎకనామిక్ ఫారం సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని 80 అడుగుల రోడ్ లో ఉన్న టిడిపి జిల్లా కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించి ఎమ్మెల్యే శంకర్ మాట్లాడారు. జగన్ రెడ్డి నిర్వాకానికి అంధకారంలోకి వెళ్ళిన పారిశ్రామిక రంగానికి నూతన వెలుగులు తీసుకురావడం కోసం తండ్రికొడుకులు చంద్రబాబు, లోకేష్ లు రేయింబవళ్ళు కష్టపడుతున్నారని పేర్కొన్నారు. నాడు తెలుగు ప్రజలకు మొదటిసారి ఐటీని పరిచయం చేసి తెలుగువాడి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పారని స్పష్టం చేశారు. నేడు మరో ఇన్నొవేషన్ కు చంద్రబాబు శ్రీకారం చిట్టారని పేర్కొన్నారు. ఏఐ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రపంచ దిగ్గజాలతో భేటీ అయ్యారని తెలిపారు. అన్ని రాష్ట్రాల ప్రతినిధులు తమ రాష్ట్ర శ్రేయస్సుకై పోటీ పడ్డారని, కానీ చంద్రబాబు మాత్రం రాష్ట్రం కోసమే కాకుండా యావత్ దేశం తరపునే దావోస్ లో నాయకత్వం వహించారని వెల్లడించారు. ప్రపంచంలోనే అత్యంత తలసరి ఆదాయం కలిగిన దేశాల్లో మన దేశాన్ని అగ్రగామిగా నిలపాలని పిలుపునివ్వడంతో పాటు తెలుగువాడి ప్రతిభను మరోసారి పరిచయం చేసేందుకు కంకణం కట్టుకున్నారని చెప్పారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంగా ఎముకులను కొరికే చలిని సైతం లెక్కచేయకుండా రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం తీసుకురావడానికి దావోస్ నడి వీధుల్లో సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ పడిన శ్రమ సత్ఫలితాలనిస్తున్నాయని వివరించారు. వెళ్ళిన ప్రతి చోట రెడ్ కార్పెట్ వేసి చంద్రబాబు, లోకేష్ కి పారిశ్రామికవేత్తలు స్వాగతం పలికారని అన్నారు. కానీ జగన్ రెడ్డిలా చేతకాని ప్రభుత్వంలా దావోస్ వెళ్ళకుండా ఇంట్లో కూర్చొని పబ్జీ ఆడుకోలేదని అన్నారు. మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్, టాటా చైర్మన్ చంద్రశేఖరన్ వంటి ప్రపంచ దిగ్గజాలు సీఎం చంద్రబాబు విజన్ ను మెచ్చుకోవడం, రాష్ట్రంలో పెట్టుబడి పెడతానని హామీ ఇవ్వడం చంద్రబాబు విజన్ 2047 విజయాన్ని సూచిస్తోందనీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో మెండ దాసునాయుడు, మదారపు వెంకటేష్, రమణ మాదిగ, వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కవిటి మండల సమస్యలను పరిష్కరించండి

- కలెక్టర్‌కు నర్తు వినతి

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలంలో పలు సమస్యలు ఉన్నాయని వాటితో నిత్యం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్సీ నర్తు రామారావు సోమవారం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు సమస్యలు వివరించి వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా మండలంలోని లండారిపుట్టుగ గ్రామ పంచాయతీ పరిధిలో గల రోడ్డు గోతులతో ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఆ గ్రామంలో పాఠశాలకు ప్రహరీగోడ లేకపోవడంతో పశువులు పాఠశాలలోకి ప్రవేశించడంతో విద్యార్థులు,ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే లండారిపుట్టుగ సచివాలయంలో 10 సచివాలయ సిబ్బందికి ముగ్గురు (వీఆర్వో, డిజిటల్ అసిస్టెంట్, ఎనర్జీ అసిస్టెంట్) మాత్రమే ఉన్నారని, మిగిలిన ఏడుగురు ఉద్యోగుల పోస్టులు ఖాళీ ఉండడంతో ఇబ్బందులు పడుతున్నారని వాటిని భర్తీ చేయాలని కోరారు. అలాగే శిలగాం నుండి జగతి వరకు వెళ్లే రోడ్డులు పలు చోట్ల భారీ గుంతలు ఉండడంతో నిత్యం వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ఈ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరారు. కవిటి ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, జూనియర్ సహాయకులు, టైపిస్ట్, 2 ఆఫీస్ సబార్డినేట్ పోస్టు ఖాళీగా ఉన్నాయని,ప్రస్తుతం ఎంపీడీవో (ఎఫ్ఎసి), సీనియర్ సహాయకులతో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. వెంటనే ఖాళీగా ఉన్న స్థానాలలో ఉద్యోగస్తులను భర్తీ చేయాలని కోరారు.

అధికారాలను కాపాడాలని కోరుతూ ధర్నా

విశాలాంధ్ర-టెక్కలి: నియోజకవర్గంలోని టెక్కలి, నందిగాం, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాల్లోని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల అధికారాలను కాపాడాలని కోరుతూ సోమవారం జిల్లా పరిషత్ ఎదుట వైసిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ పేరాడ తిలక్ తో పాటు నాలుగు మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు నాయకులు ధర్నా చేపట్టారు. రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, స్థానిక కూటమి నాయకుల ఒత్తిడితో నాలుగు మండలాల్లోని పంచాయతీ నిధులు, మండల పరిషత్ నిధులు, జిల్లా పరిషత్ నుంచి వచ్చే నిధులు ఖర్చు చేయకుండా అడ్డుపడుతున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చేందుకు నాలుగు మండలాల ప్రజా ప్రతినిధులతో గ్రీవెన్స్ కి వెళ్తుండగా స్థానిక పోలీసులు అడ్డుకోవడంతో ధర్నా నిర్వహించి నినాదాలు చేశారు. దీంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. అనంతరం పోలీసులు అనుమతించడంతో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కు వినతిపత్రం అందజేశారు. రాజకీయ కక్షతో నియోజకవర్గంలోని నాలుగు మండల పరిషత్తులు, పంచాయతీలో నిధులు వినియోగించకుండా అధికార పార్టీ నాయకుల వత్తిడితో అధికారులు అడ్డుకోవటంతో అభివృద్ధి కుంటుపడుతున్నదని కలెక్టర్ దృష్టికి తిలక్ తీసుకెళ్లారు. దీనిపై తక్షణం చర్యలు తీసుకోవాలని లేకపోతే కలెక్టరేట్ ఎదుట దీక్షలు చేపడతామని తిలక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు దువ్వాడ వాణి, పేరాడ భార్గవి, దుబ్బ వెంకటరావు, ఎంపీపీలు అట్ల సరోజినమ్మ, నడుపూరు శ్రీరామమూర్తి, రోనంకి ఉమా మల్లయ్య, జిల్లా పార్టీ నాయకులు కుర్మాన బాలకృష్ణారావు, అన్నెపు రామారావు, నాలుగు మండలాల సర్పంచులు ఎంపీటీ సభ్యులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలు శెలవు దినాల్లో తెరవకూడదు

డిప్యూటీ జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి

విశాలాంధ్ర-నరసన్నపేట: జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు ప్రభుత్వ శెలవు దినాల్లో తెరవకూడదని జిల్లా విద్యా శాఖ డిప్యూటీ అధికారి, విజయకుమారి అన్నారు. సోమవారం స్థానిక ఎం.ఈ.ఓ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్‌లతో ఆమె సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రైవేట్ యాజమాన్యంలో ఉన్న ప్రతీ ఒక్కరూ సకాలంలో ఇన్‌కమ్ టాక్స్ ఫారమ్స్ అందచేయాలన్నారు. అంతేకాక ఈ.పి, జి.పి, ఎఫ్.పి అన్లైన్ వర్క్స్ అన్నీ ప్రభుత్వ ఆదేశాల మేరకు సకాలంలో మండల విద్యాశాఖాధికారి కార్యాలయానికి అందచేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం తమ సమస్యలపై వినతి పత్రాన్ని విజయకుమారికి అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ-1,2 యు.శాంతారావు, పి.దాలినాయుడు, ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్‌లు, వెలమల భాస్కరరావు, బోర రామారావు, ఈగల వేణుగోపాలరావు, ధర్మాన వాసుదేవరావు, తర్ర రామకృష్ణ, యిప్పిలి రవికుమార్, బాడాన నారాయణరావు, డబ్బీరు కిరణ్‌చంద్ పట్నాయిక్, కె.కోటిబాబు, ఆర్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.